# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>18.10.2025.</u>**

**చైన్ స్నాచింగ్ కేసులో CC Camera ల ద్వారా నింధితుడి అరెస్ట్**

**నింధితుడి వద్ద నుండి సుమారు 08 లక్షల 32 వేల రూపాయల విలువైన 64 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాదీనం.**

NTR పోలీస్ కమీషనరేట్, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ.ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారి ఉత్తర్వుల మేరకు, క్రైమ్ DCP. శ్రీ కె. తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు, క్రైమ్ ADCP శ్రీ ఎం.రాజారావు గారి ఆద్వర్యంలో, ACP శ్రీ వెంకటేశ్వర్లు, CCS ఇన్స్పెక్టర్స్ వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఇటీవల ఎన్.టి.ఆర్ జిల్లానందు జరుగుతున్న దొంగతనాలు మరియు చైన్ స్నాచింగ్ ల ను నివారించడంలో ప్రత్యేక దృష్టి సారించి సంఘటనా స్థలానికి చేరుకొని సాంకేతక ఆధారాలను సేకరించి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగినది.

ఈ క్రమంలో CCS బృందానికి CC Camera ల ద్వారా రాబడిన పక్కా సమాచారం మేరకు **<u>ది.18.10.2025</u>** నాడు ఉదయం 11.00 గంటల సమయంలో గవర్నర్ పేట రాజగోపాలచారి వీధి మార్జిన్ నందు సమీపంలో ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్టు చేయడమైనది.

**<u>ది.13.10.2025</u>** తేదినాడు ఉదయం 10.00 గంటల సమయములో చుట్టగుంట, కాకాని నగర్ లో గల సత్య ఏజెన్సీస్, అత్యాధునిక బిల్డింగ్ మెటిరియల్ సప్లయర్స్ అయిన బాడిత సత్యవతి అనే ఆమె దగ్గరికి ఒక వ్యక్తి వెళ్లి తను AC లు రిపేర్ వర్క్ చేస్తుంటానని, అందుకొరకు ప్రక్కనే ఖాళీగా ఉన్న పోర్షన్ ను తనకు అద్దె కు ఇవ్వమని అడిగి తర్వాత మళ్ళీ వస్తానని చెప్పి వెళ్ళిపొయినాడు.

మరలా ముద్దాయి తన యొక్క పధకంలో భాగంగా రాత్రి 07.30 గం''ల సమయంలో సత్య ఏజెన్సీ, అత్యాధునిక బిల్డింగ్ మెటిరియల్ సప్లయర్స్ వద్దకు వెళ్లగా, ఆ సమయములో సుమారు 55 సం''రాలు వయస్సు గల సత్యవతి అను ఆమె కుర్చీలో

కూర్చొని ఉండగా ఒక్కసారిగా ముద్దాయి షాప్ లోపలకు వెళ్లి షాప్ షట్టర్ లాగి, "నీ మెడలో ఉన్న బంగారపు గొలుసు ఇవ్వు లేకపోతే నిన్ను చంపేస్తా" ఆమె మెడ పైన కట్టర్ కత్తి పెట్టి బెదిరించగా, చంపెస్తాడేమో అనే భయంతో ఆమె తన మెడలోని బంగారపు గొలుసు తీసి అతనికి ఇవ్వగా, అతను అది తీసుకొని వెంటనే షాప్ యొక్క షట్టర్ తెరుచుకొని పారిపోయినాడు.

ఈ క్రమంలో శ్రీ ఎం.రాజారావు గారి ఆద్వర్యంలో, ఎ.సి.పి. శ్రీ వెంకటేశ్వర్లు, సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్స్ వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఇటీవల విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ.ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారి ఆధ్వర్యంలో విజయవాడ ప్రజలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, నేరస్తులను మరియు వారి కదలికలను గుర్తించుటకు యావన్మంది పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండి, అనుక్షణం నేరస్తులను పసిగట్టుటకు ఏర్పాటు చేసిన సుమారు 10,000 అత్యంత ఆధునికమైన CC Camera లను మాచవరం పోలిసు స్టేషన్ పరిధిలో, సత్యనారాయణపురం, కృష్ణలంక, గవర్నర్ పేట, వన్ టౌన్ మొదలగు పోలిసు స్టేషన్ పరిధిలలో గల CC Camera లు మరియు కమాండ్ అండ్ కంట్రోల్ కి అనుసంధానం చెయ్యబడిన CC Camera లను క్షుణ్ణంగా పరిశీలించి ఈ రోజున ముద్దాయిని గుర్తించి గవర్నర్ పేట రాజగోపాలచారి వీధిలో అనుమానంగా తిరుగుతున్న బూరగ గోపీనాథ్ అలియాస్ గోపి, S/o వెంకటేశ్వరరావు వయసు 20 సంవత్సరాలు, నియర్ నాగార్జున పబ్లిక్ స్కూల్, లెనిన్ నగర్ ,విజయవాడ అను వానిని అదుపులోనికి తీసుకొని, విచారించి, అరెస్ట్ చేసి, నింధితుడి వద్ద నుండి సుమారు 08 లక్షల 32 వేల రూపాయల విలువైన 64 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాదీనం చేసుకోవడమైనది.

ఈ సందర్భంగా చైన్స్ స్నాచర్ను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఏఎస్ఐలు బాలయ్య , బి. వెంకట స్వామి, సత్యనారాయణ, కానిస్టేబుల్ సి.హెచ్.ఎం.ఎస్. నారాయణ(మిధున్) లను పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు ప్రత్యేకంగా అభినందించారు .

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ గారితో పాటు, క్రైమ్ డి.సి.పి. శ్రీ తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, క్రైమ్ ఏ.డి.సి.పి. శ్రీ ఎం.రాజరావు గారు, ఎ.సి.పి. శ్రీ వెంకటేశ్వర్లు గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.